క్లుప్తంగా

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

యాదగిరిగుట్ట: తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు కోరారు. ఈమేరకు బుధవారం యాదగిరిగుట్టలో దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతలకు వినతిపత్రం అందజేశారు.

కట్ట మైసమ్మ ఆలయం నిర్మించాలి

యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా గండి చెరువుపై కట్టమైసమ్మ ఆలయాన్ని తొలగించారని, తిరిగి ఆలయాన్ని పునర్నిర్మించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, యాదగిరిపల్లి గ్రామస్తులు సీస కృష్ణ, మిట్ట వెంకటయ్యగౌడ్ కోరారు. ఈమేరకు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డిలకు వారు వినతిపత్రం అందజేశారు.

విమలమ్మ మృతి బాధాకరం

ఆత్మకూరు(ఎం): విమలమ్మ మృతి బాధాకరమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి మాతృమూర్తి విమలమ్మ మృతి చెందడంతో ఆమె దశదిన కర్మను ఆత్మకూరు మండలంలోని పుల్లాయిగూడెంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, నాయకులు పడాల శ్రీనువాస్, సూదగాని హరిశంకర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమకు అవార్డు



అవార్డు అందుకుంటున్న దివీస్ మేనేజర్

చౌటుప్పల్: విద్యారంగానికి తమవంతు తోడ్పాటు అందిస్తున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఉన్న దివీస్ పరిశ్రమకు ఉత్తమ దాత అవార్డు లభించింది. దశాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి భువనగిరిలో జరిగిన ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్‌తివారీలు అవార్డు అందజేశారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..



మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): ప్రజల ఆశీర్వాదంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీర్ల ఫౌండేషన్ చైర్మన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం, రహీంఖాన్‌పేటలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పలు పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ తాళ్లపెల్లి స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

ఆలేరురూరల్: ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం ప్రటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు, ప్రముఖులతో కలిసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ, మండల అధ్యక్షుడు బడుగు జహంగీర్, రాఘవేంద్ర, సంగు భూపతి, తోట మల్లయ్య, బందెల సుభాష్, మహేష్, గంగేష్, సందీప్, రాజు, శంకర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

భువనగిరిటౌన్: ప్రగతి శీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా మహాసభను ఈ నెల 30న భువనగిరిలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో నిర్వహించనున్నట్లు పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ తెలిపారు. మహాసభల కరపత్రాలను బుధవారం భువనగిరిలోని ప్రిన్స్‌కార్నర్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కోసం పీవైఎల్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో చిరబోయిన బాలకృష్ణ, వెంకటేష్, బడికె ఉదయ్, నర్సింహులు పాల్గొన్నారు.

పాల సంఘం ఎన్నిక

మోత్కూరు: మండలంలోని పనకబండ గ్రామంలో బుధవారం పాల సంఘం చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక నిర్వహించారు. చైర్మన్‌గా పొన్నె బోయిన నరసింహ, డైరెక్టర్లుగా శ్రీనివాస్, యాదగిరి, యాదయ్య మల్లయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని తిరుమలేష్, పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, కిషోర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి యోగా తప్పనిసరి



చౌటుప్పల్‌లోని కోర్టులో యోగా చేస్తున్న జడ్జి మహతి వైష్ణవి తదితరులు



భూదాన్‌పోచంపల్లిలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



యోగా ఆసనాలు వేస్తున్న ఎయిమ్స్ వైద్యులు

చౌటుప్పల్: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా చేయాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మహతి వైష్ణవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, స్థానికులతో కలిసి జడ్జి యోగా చేశారు. కార్యక్రమంలో తాడూరి పరమేష్, జెల్ల రమేష్, ఊడుగు శ్రీనివాస్, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, బడుగు శ్రీకాంత్, నర్సింహ, ఖయ్యూం, జంగయ్య, సిబ్బంది, స్థానికులు, తదితరులున్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

వివిధ యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పాలకూర్ల పాండు, ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, కదారి అయిలయ్య, కట్ట కృష్ణ, దుర్గయ్య, మల్లేశం, వెల్తూరి జంగయ్య, చింతల తిరుమల్‌రెడ్డి, ఊడుగు రమేష్ తదితరులున్నారు.

భూదాన్‌పోచంపల్లి: యోగాను ప్రపంచానికి అందించిన ఘనత మన దేశానికే దక్కిందని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేష్, పాలెం శివకృష్ణ, పాక మల్లేశ్, బోధిధర్మ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్యకాశీ, ఉపాధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

బీబీనగర్: ఆధ్యాత్మిక, ఆరోగ్య జీవనంపై యోగా ప్రభావం ఉంటుందని వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ అధ్యక్షుడు స్వామి బోధమయానంద అన్నారు. బుధవారం బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, డాక్టర్ నితిన్‌జాన్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలో గల బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ వేణుగోపాల్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల జిల్లా ప్రజాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువు సిలోజు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు పోరెడ్డి రంగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని బీసీ హాస్టళ్లలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఆకుల రమేశ్, కూరెళ్ల సందీప్‌చారి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల విభాగం జిల్లా అధికారి ధనుంజనేయులు, హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, చిలువేరు సైదులు, రాచకొండ రాచప్ప, బొడ్డుపల్లి సైదులు, రమేష్, సురేష్, సందీప్, జున్ను తదితరులున్నారు.

గుండాల: గుండాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, డాక్టర్ హైమావతి, డాక్టర్ యూనిస్ పాల్గొన్నారు.

వలిగొండ: మానవ జీవన శైలిలో యోగా ఒక భాగమని ఎంపీడీఓ గీతారెడ్డి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వలిగొండ మండల కేంద్రంలో సహచర ఉద్యోగులతో కలిసి యోగా చేశారు. కార్యక్రమంలో నిరంజన్, అంజిరెడ్డి, పరుశురాములు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రతిరోజు యోగా చేస్తే ఎలాంటి శారీరక, మానసిక రుగ్మతలు దరిచేరవని మోటకొండూర్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో పీఈటీలు వినోద్‌కుమార్, నవనీత, మధుసూదన్, లీలావతి, భాగ్యలక్ష్మి, గీత, సృజన, మమత, అరుణ, పూర్ణిమ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్‌లు యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, మొగిలిపాక తిరుమల రమేష్, తెల్జిరి శ్రీశైలం, వంటేరు సువర్ణ, ఆరె స్వరూప, బీమగాని రాములు, కుండె పద్మ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో..

భువనగిరి: మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్ పల్లె గోవర్ధన్‌రెడ్డి, రాజీవ్, మహేష్ ఇస్మాయిల్, ప్రియాంక్ అనిత, సాహితిరెడ్డి, పావని, నాగరాజు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో యోగా ప్రాముఖ్యత వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ స్వప్న, మండల ఆయుష్ వైద్యాధికారి క్రాంతి కుమార్, సీహెచ్ఓ మురళీధర్ రెడ్డి, ఫార్మసిస్ట్ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండల వ్యాప్తంగా బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో యువ సంఘర్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వజ్రాసనం, ప్రాణాయామం నేర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అనుమాజు రామాచారి, సర్పంచ్ బొక్క యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సుదర్శన్ పాల్గొన్నారు.

మోత్కూర్: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా గురూజీ కట్టెకోల మధు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంజయ్య పాల్గొన్నారు.



బొమ్మలరామారంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో..



యాదగిరిగుట్ట రూరల్: రాళ్లజనగాం గ్రామంలో యోగా చేస్తున్న ఉపాధి హామీ కూలీలు



భువనగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



కొలనుపాకలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత



భువనగిరి: నృత్యాలు చేస్తున్న చిన్నారులు



రామన్నపేట: పూజలు చేస్తున్న భక్తులు

ఆలేరురూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాకలో ఉన్న సోమేశ్వరాలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవానికి ఆమె హాజరై ఏర్పాట్లను పరిశీలించారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూపదీప నైవేద్య పథకంలో కొత్తగా యాదాద్రి జిల్లాలోని 65 ఆలయాలు ఎంపిక అయ్యాయని తెలిపారు. కొలనుపాక అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, చందోజు శివకుమారాచార్యులు, చలివేదుల రాజేశ్వర శర్మ, నిమ్మల అమలేశ్వర్‌శర్మ, నారాయణ, మణికంఠశర్మ, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీడీఓ యాదగిరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రామన్నపేట: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రామన్నపేట మండలంలోని సిరిపురం శివాలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, ఏపీఓ వెంకన్న, ఆలయ చైర్మన్ నన్నూరి నర్సిరెడ్డి, సంగిశెట్టి సత్యనారాయణ, మల్లేశం, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభూ మూర్తికి పంచామృతాభిషేకం, శ్రీసుదర్శన నారసింహ హోమం, స్వామివారికి అభిషేకం, కల్యాణ మహోత్సవం చేపట్టారు. అనంతరం గరుడ వాహన సేవ, భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్య, వెనుముల జగన్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని గుండ్లగూడెంలో సీఎస్‌ఐ వెస్లీ చర్చిలో పాస్టర్ల సంఘం సెక్రెటరీ ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో జయరాజ్, వనితావిజయ్‌కుమార్, ఏలియా, రూప, పౌల్, దీపిక, రవి, సుగుణ, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



ఆలేరు వెస్లీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన



28వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి: పట్టణంలోని 19, 28వ వార్డుల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించారు. 19వ వార్డులో సీసీ రోడ్డు పనులు, 28వ వార్డులో డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రఘునాథ్, అమర్ ఉన్నారు. అదేవిధంగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని గాస్పల్ చర్చిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరయ్యారు.

ఆలయాల పునర్నిర్మాణానికి రూ.7.50 కోట్లు



రామన్నపేటలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను సన్మానిస్తున్న స్థానికులు

రామన్నపేట: నియోజకవర్గంలోని ఇనుపాముల శ్రీపచ్చల పార్వతీసోమేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ.5కోట్లు, రోడ్డు నిర్మాణానికి రూ.1.50కోట్లు, రామన్నపేట శ్రీచెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణానికి రూ 2.50 కోట్లు మంజూరైనట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. బుధవారం రామన్నపేటలో ఆయన మాట్లాడారు. 25 దేవాలయాలను ధూపదీప నైవేద్యం పథకంలో చేర్చడం జరిగిందని చెప్పారు. జూన్ నెలకు సంబంధించిన నిధులు విడుదలయ్యాయన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, గోదాసు సుగ్రీవులు, విజయానందం, సుదేష్, రమేష్, భిక్షపతి, లక్ష్మణ్ ఉన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాలువ పనులు పూర్తిచేయాలి



కాలువను పరిశీలిస్తున్న నాయకులు

రామన్నపేట: అసంపూర్తిగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువ ఆధునీకరణ పనులు పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రామన్నపేట మండలంలోని వెల్లంకి శివారులో ధర్మారెడ్డిపల్లి కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ప్రభుత్వం కాలువ ఆధునీకరణకు రూ.65కోట్లు మంజూరు చేసినా పనులు సాగకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, వెంకటేశం, ఉపేందర్, నర్సింహాచారి, విజయభాస్కర్, అంజయ్య, మల్లారెడ్డి, నాగేష్, బాబురావు, సురేందర్‌రెడ్డి, నర్సింహ, పవన్, లింగయ్య పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి



రామన్నపేట: కక్కిరేణిలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజలు



భువనగిరి: జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ నాయకులు

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి సుధీర్, మధుసూదర్, రుకోధర్, యాదగిరిస్వామి, కావ్య, శ్రీను ఉన్నారు.

భువనగిరి: భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు దేవరకొండ నర్సింహాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి కృష్ణాచారి, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు వినోద్ కుమార్, సురేష్ చారి, లక్ష్మణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో బుధవారం విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కందుకూరి కిషోర్, ప్రతినిధులు శ్రావణ్‌కుమార్, ఎంపీ చారి, దాసోజు సంపూర్ణాచారి, చొల్లేటి లక్ష్మీనారాయణ, రాము, పాండు, శ్రీను, నాగేష్, మల్లిఖార్జున్, కృష్ణమాచారి, వెంకన్న తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...

తంగడపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ 6వ వార్డు అధ్యక్షుడు రావుల ముత్యాలు ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కొయ్యడ శేఖర్, బొడ్డు ముత్యం, లింగస్వామి, బాలకృష్ణ, అస్లాం, హరీష్, నాని, పరిపూర్ణాచారి, లింగస్వామి, నర్మద, తదితరులు ఉన్నారు.

వలిగొండ: ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగాధర్ రాములు, బిటి పాముల సత్యనారాయణ, రవీంద్ర, రాజు, ఎల్లంకి నాగరాజు, పబ్బు స్వామి, బలుగూరు నరేష్‌రెడ్డి, మన్యం ప్రకాష్ రెడ్డి, పబ్బు షట్టయ్య, యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూర్: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం మోత్కూరులో జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నిలిగొండ మత్స్యగిరి, దొంతోజు, యాదగిరి, అన్నందాసు మత్స్య గిరి, మణికంఠ, నర్సింహ, మల్లయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ రాణి, ఏఎన్‌ఎంలు కేతమ్మ, పద్మ వీబీకే చిల్ల అశోక్, శ్రీను, రాజు, నర్సిరెడ్డి, ప్రసాద్, కిషన్ కవిత, సూర్యకళ, మారయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

● ఘనంగా వీడ్కోలు సమావేశం

చౌటుప్పల్: చౌటుప్పల్ ఎస్సైగా విధులు నిర్వహించి సీఐగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ప్రభాకర్‌కు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

● విద్యుదాఘాతంతో గేదె మృతి

బీబీనగర్: మండలంలోని అన్నంపట్ల గ్రామంలో బుధవారం విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు కసగోని ఎల్లాగౌడ్ తన వ్యవసాయ పొలంలో గేదెలను మేపుతుండగా గాలిదుమారానికి కిందకు వేలాడి ఉన్న విద్యుత్ తీగలు గేదెకు తగలడంతో మృతి చెందింది.

● విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

భువనగిరి: మండలంలోని అనంతారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉప సర్పంచ్ విఠల్ వెంకటేష్ ఆధ్వర్యంలో పవిత్రా ఇన్‌ఫ్రా డెవలపర్స్ శ్రీనివాస్, రాజుల సహకారంతో సుమారు 350 నోటు పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్, వార్డు సభ్యులు వేణు, మంగమ్మ, ఇంద్రమ్మ, గణేష్, మహేష్ పాండు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబిత ఉన్నారు.

● ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేద్దాం

భువనగిరిటౌన్: ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని సామాజిక ఉద్యమ నాయకుడు కొడారి వెంకటేష్ కోరారు. బుధవారం భువనగిరిలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ లో స్కీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శీరాముల నాగరాజు, ప్రాజెక్టు డైరెక్టర్ కొండమడుగు భాను కుమార్, కౌన్సిలర్ రేణుక, ఔట్ రీచ్ వర్కర్స్ శ్రవంతి, వాణి, ఆర్టీసీ సిబ్బంది అన్వర్ పాషా, వెంకటేష్, నాయకులు మేడి కోటేష్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

● రుణమాఫీ అమలు చేయాలి

మోత్కూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఈమేరకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ షేక్ అహ్మద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వారిలో పార్టీ నాయకులు పాంబుగుల రమేష్, పిట్టల చంద్రయ్య, కందుకూరి నర్సింహ, తాటి కర్ణకర్, రైతులు అంతటి శంకరయ్య, మిదిదొడ్డి మల్లయ్య తదితరులున్నారు.

● కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్: పట్టణంలోని రాజీవ్‌స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ రామచంద్రం, దేవేందర్, సుర్వి నర్సింహ, కేతరాజు అచ్చయ్య, పల్సం శ్రీను, పందుల రాజేష్, రాంబాబు, శ్రీకాంత్ తదితరులున్నారు.

● ఆర్థికసాయం అందజేత

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరంలో ఇటీవల బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగాల సాగర్ గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.25వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈ సాయాన్ని గ్రామశాఖ నాయకులు బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాటెపల్లి సిద్ధమ్మ, గ్రామ అధ్యక్షుడు గర్దాసు విక్రమ్, నాయకులు మందడి సాగర్‌రెడ్డి, మంటి లింగస్వామి, నర్సింహ, దశరథ, శ్రీనివాస్, జానయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

● అనారోగ్యంతో బాధపడుతుండడంతో..

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఆర్‌ఎస్‌ఎస్ సంఘ్ జిల్లా ఖండకార్యావాహ బూడిద మత్స్యగిరి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈనేపథ్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు పక్షాన ఆ పార్టీ నాయకులు రూ.10వేల ఆర్థికసాయాన్ని బుధవారం ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రంగ సత్యనారాయణ, బెలిదే అశోక్, నంగునూరి బాలరాజు, జంపాల శ్రీనివాస్, పులెపాక అంబేద్కర్ తదితరులున్నారు.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమించాలి



వలిగొండలో మహేందర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మోత్కూర్: వేముల మహేందర్ స్ఫూర్తితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు వ్యవసాయ, ఉపాధి కూలీలు ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరు పట్టణంలోని సుందరయ్య కాలనీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బొల్లు యాదగిరి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వలిగొండ: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ వర్ధంతిని బుధవారం వలిగొండలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య నివాళులర్పించారు. సిర్పంగి స్వామి, సాయిని యాదగిరి, చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, నర్సింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: సీపీఎం నాయకుడు వేముల మహేందర్ వర్ధంతిని బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు ప్రసాదం విష్ణు, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, జగన్, రాజు, అలీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రల పంపిణీ

బొమ్మలరామారం: డాక్టర్ ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ సుశీలాదేవి, మమత, ఎంపీటీసీ అనిత, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, జమీల్ పాల్గొన్నారు.